నేటి దినపత్రిక
# 18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు : 8

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 16)ః తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ హౌసింగ్ సర్వే లో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ రోడ్ నెంబర్ 1, మణికొండ క్వార్టర్స్‌లో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌తో పటు సిబ్బంది కలిసి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఇండ్లు లేని అసలైన పేదలు ఎవరు అని తెలుసుకొని ఇండ్లు ఇవ్వడానికి ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో ప్రభుత్వం, ఎన్‌హెచ్ఐ అధికారుల నిర్లక్ష్యం

- ఈఐఏ రిపోర్టు ఇవ్వడంలో కాలయాపన
- ప్రజలు రోడ్డు కోసం కొట్లాడే సమయం వచ్చింది
- ప్రభుత్వం,అధికారులను నిలదీయకుంటే రోడ్డు పనులు ఆలస్యం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) ః ప్రభుత్వం, నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... నేషనల్ హైవే పనుల ఇయరింగ్ తీర్పు చూసేందుకు ఈనెల 13న చెన్నైలోని ఎన్‌జీటీ కోర్టుకు వెళ్లడం జరిగిందని, అక్కడ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని తెలిపారు. 2017లో అంతరాష్ట్ర రహదారి నుంచి డీపీఎల్ ప్రాజెక్టు అప్పగించి జాతీయ రహదారిగా గుర్తించిందన్నారు. 2018,19లో రోడ్డు కోసం టెండర్‌కు పిలిచారని, టెండర్‌లో కాలయాపన జరగడంతో 2021లో రోడ్డు కోసం రూ.928కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. 2022లో ఎన్‌జీటీని ఆశ్రయించి మర్రిచెట్లు కొట్టొద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసు వేశారని తెలిపారు. 2023 నవంబర్ 6న ఎన్‌జీటీ నుంచి క్లియరెన్స్ వచ్చిందని అధికారులు అబద్దాపు మాటలు చెప్పారని తెలిపారు. ఈఐఏ రిపోర్టు ఇవ్వాలని కోర్టు అడిగితే అధికారులు నీళ్లు నమిలారన్నారు. 4నెలల్లో ఈఐఏ రిపోర్టు ఇవ్వాలని సమయం ఇచ్చిన ఏడాది కావస్తున్న రిపోర్టు ఇవ్వాలేదని మండిపడ్డారు. కోర్టులో అబద్దాపు మాటలు చెప్పాలని చూస్తే కోర్టు అధికారులకు చీవాట్లు పెట్టిందన్నారు. రోడ్డు పనుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇచ్చిన సమయంలో ఈఐఏ రిపోర్టు ఇచ్చి ఉంటే రహదారి పనులు జరిగేవని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ రోడ్డును పట్టించుకోకుండా తప్పు చేసిందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అనడం సిగ్గుచేటాని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో అందరికి తెలుసని తెలిపారు. మిగతా 2లో

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 16)ః వికారాబాద్ జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డితో కలిసి సందర్శించారు. సోమవారం పట్టణం లో గర్ల్స్ హై స్కూల్, నాగార్జున హై స్కూల్, సిధార్థ హై స్కూల్, బాస్యం, సంగం లక్ష్మి బాయి స్కూల్,శ్రీ చైతన్య స్కూల్, సాయి డెంటల్ కళాశాల, బృంగి ఇంటర్నేషనల్ స్కూల్‌లలో జూజరుగుతున్న పరీక్ష-2 కేంద్రాలను కలెక్టర్ జిల్లా ఎస్‌పిలతో కలిసి పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు.

## సర్పంచ్‌ల ఆత్మహత్యలకు బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

### విలేకరుల సమావేశంలో ఆమనగల్లు మండల కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఆమ నగల్లు మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులివ్వకుండ సర్పంచ్‌లను వేదనకు గురిచేసింది కాకుండ తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లజూస్తున్నట్లు వారు విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆమనగల్లు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం.ఏ ఖలీల్, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సర్పంచులపై పెండింగ్ బిల్లులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తున్నట్లు మండిపడ్డారు. పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్‌దేనని, గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సర్పంచులను ఉపసర్పంచ్‌లకు బిల్లు ఇవ్వకుండా వారి ఆత్మహత్యకు కారణమైన బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్పంచ్‌ల సమస్యల గురించి మాట్లాడటం విడ్డ రంగా ఉందన్నారు. మిగతా 2లో

### జ్యోతి బా పూలే బాలికల హాస్టల్‌లో

## ఎలుకల హడావిడి...

### - ఐదుగురు విద్యార్థినులపై దాడి



కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్, 16): మహాత్మా జ్యోతి బా పూలే బాలికల హాస్టల్‌లో ఎలుకలు స్వైర విహారం చేస్తూ ఐదుగురు విద్యార్థులపై దాడి చేశాయి. ఆదివారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు విద్యార్థులను కరిశాయి. గుట్టుచప్పుడు కాకుండా హాస్టల్ సిబ్బంది సోమవారం ఉదయాన్నే కీసర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు చికిత్స అందించారు. హాస్టల్ సిబ్బంది, ప్రిన్సిపల్ మహా లక్ష్మీ దీనిని బయటకు పొక్కకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

దద్దుర్లు మాత్రమే వచ్చాయి: ప్రిన్సిపాల్ మహా లక్ష్మీహాస్టల్ ప్రిన్సిపల్ "దద్దుర్లు మాత్రమే వచ్చాయని," "ఎలుకలు కరిశాయి అనడంలో నిజం లేదని," తప్పుడు ప్రచారం నమ్మద్దని అన్నారు. కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. సౌందర్య లతఅయితే కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్. సౌందర్య లత ఐదుగురు విద్యార్థులకు ఎలుకలు కరిచినందుకు చికిత్స అందించామని తెలిపారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ హాస్టల్ లో పరిస్థితులను మెరుగుపర్చాలని, విద్యార్థుల ఆరోగ్యంపై హాస్టల్ సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు.



# ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతులకు కృషి

▶▶ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి ▶▶ మోడల్ స్కూల్ హాస్టల్‌ను సందర్శించిన నాయకులు




కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గురుకులాలు, వసతి గృహల రూపురేఖలు మారనున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు మెస్ పెంచడంతో గురువారం మండలంలోని నేదునూరు మోడల్ స్కూల్ హస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

★గ్రామంలో దివ్యాంగులకు బస్సుపాసులు తన సొంత డబ్బులతో బస్సు పాసులు అందించారు.



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేట్ ఎండి అఫ్జల్‌బేగ్, గ్రామ అధ్యక్షుడు సురేష్, ఆలయ చైర్మన్ రూప్ చందర్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు,మాధవరెడ్డి, దర్శన్, బాలయ్య, సురేందర్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, మహేందర్,హెచ్.మహేందర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

★గ్రామంలో దివ్యాంగులకు బస్సుపాసులు తన సొంత డబ్బులతో బస్సు పాసులు అందించారు.

## జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న శ్రీనివాస్

–హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16)ః రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్‌ను బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపిక చేసింది. బహుజన సాహిత్య ఆకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 17వ నేషనల్ కాన్ఫిరెన్స్‌లో బహుజన సాహిత్య ఆకాడమీ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఐదేళ్లుగా గ్రామాభివృద్ధికి కృషి చేయడంతో బహుజన సాహిత్య ఆకాడమీ తనను గుర్తించి ఉత్తమ సర్పంచ్‌గా ఎంపిక చేసి అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ అవార్డు తనకు గుర్తు చేస్తుందన్నారు. రావులపల్లికి ఉత్తమ గ్రామసర్పంచ్ అవార్డు రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కోఆపరేటివ్ అప్లికేషన్స్‌లో ఎమ్మె గణేష్‌కు రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్

సన్మానించి అభినందనలు తెలిపిన పీఏసీఎస్ పాలకవర్గం



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 16):డిప్లమా ఇన్ కోఆపరేటివ్ మేనేజేమ్మెంట్ కంప్యూటర్ అప్లికేషన్స్ మహేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం నుండి ఎమ్మె గణేష్‌కు రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు.సోమవారం పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు, ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందించారు. అక్టోబర్ నెలలో పరీక్షలు నిర్వహించగా డిసెంబర్ 12 ఫలితాలు విడుదల కావడంతో గణేష్ రెండవ ర్యాంకు సాధించాడు. సన్మాన కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్, సంఘం కార్యదర్శి ఎండి.షఫీక్, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా కోఆపరేటివ్ యూనియన్ హైద్రాబాద్ ప్రిన్సిపల్ భూక్య వెంక న్న శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వర్తించాలి : ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు మంజూరుచేయడానికి ప్రత్యేక యాప్ ద్వారా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేను గ్రామ కార్యదర్శులు పకడ్బందీగా నిర్వర్తించాలని ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులను గుర్తించడంలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండ జాగ్రత్తలు వహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆమనగల్లు మండలం పోలెపల్లి, శెట్టిపల్లి, కొత్తకుంటతాండ, శంకర్‌కొండతాండలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇంటింటి సర్వేను సోమవారం ఎంపిడిఓ పరిశీలించారు. అనంతరం ఆకుతోటపల్లి, శెట్టిపల్లి గ్రామాలలో నర్సరీ ఏర్పాటు పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా



ఆమనగల్లు మున్సిపాలిటి 3వ, 8వ వార్డు, 5వ వార్డులలో లో ప్రారంభమైన ఇందిరమ్మ ఇంటింటి సర్వేను మున్సిపల్ చైర్మన్ చైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమీషనర్ వసంతలు ఇందిరమ్మ కమిటి సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆయాచోట్ల నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో ప్రభుత్వం, ఎన్‌హెచ్‌ఐ అధికారుల నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి...

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య రోడ్డు పనులను తొందరగా చేయిస్తే చేవెళ్ల గడ్డపై తానే స్వయంగా సన్మానం చేస్తానన్నారు. పార్టీలకతీతంగా రోడ్డు కోసం కొట్లాడే సమయం వచ్చిందని, ప్రజలంతా రోడ్డు కోసం ఉద్యమించాలన్నారు. ప్రభుత్వంపై, అధికారులపై ప్రజలు ఒత్తిడి పెంచాలని, ఈఐఏ రిపోర్టు ఎప్పుడు ఇస్తారో అధికారులను నిలదీయాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడే ప్రజలు స్పందించడం మానుకుని రోడ్డు అయ్యే వరకు కొట్లాడాలని సూచించారు. ప్రజలు రోడ్డు కోసం సీరియస్‌గా పోరాడాలని వివరించారు. ప్రభుత్వం,అధికారులపై వత్తిడి పెంచాకుంటే రోడ్డు పనులు మరింత అలస్యమవుతుందన్నారు. ఎంపీ, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే రోడ్డు కోసం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల అంజనేయులు, పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శివారెడ్డి, మోహన్‌రెడ్డి, నరహరిరెడ్డి, నాయకులు విగ్నేశ్వర్‌గౌడ్, మాణిక్యరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాంప్రసాద్, అబ్దుల్‌గని, గుడుపల్లి చంద్రశేకర్, రామగౌడ్, అంజయ్య,కృష్ణ, రాజు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌ల ఆత్మహత్యలకు బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

మొదటిపేజీ తరువాయి...

అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి పట్టించుకోని అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్‌రావుకు,నేడు అసెంబ్లీలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు గుర్తుకు రావడం హాస్యస్పదమన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను కూడ దారి మళ్లించి, సర్పంచ్‌లను ఇబ్బందులకు గురిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని వారు ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్‌ల సమస్యలు పట్టని బీఆర్ఎస్ నేతలు, అధికారం కోల్పోయాక సర్పంచ్‌లపై ప్రేమ ఒలకబోస్తూ మొసలి కన్నీరు కార్చడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని వారు విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం మానుకొని తెలంగాణ అభివృద్ధికి కలిసిరావాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ ఆలీం, బలరాం, ఏఎమ్‌సి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, నాయకులు మహ్మద్ రఫీ, నాజర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్టు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌తో మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతారన్న ఉద్దేశ్యంతో వారిని పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షుడు బొడ్డు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. అప్పులు చేసి గ్రామాలు అభివృద్ధి చేసినా పెండింగ్ బిల్లులు రాక ఇప్పటికే చాలామంది మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న సందర్భంగా రూ. కోట్లు వెచ్చించి ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటోందని, కానీ, తమ బిల్లులు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో కలిపి మొత్తం రూ. 3కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పోలీసులతో అరెస్టులు చేయించి బిల్లులను ఆపుతామంటే సహించేది లేదన్నారు. కావునా ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించి తమ చిత్తశుద్దిని చాటుకోలన్నారు. అరెస్టు అయినా వారిలో మాజీ సర్పంచ్‌లు అనిరెడ్డి జగన్ రెడ్డి, బాల్‌రాజ్, రఘు, అనిత నర్సింహ గౌడ్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# "ఆరోగ్య చైతన్యం ప్రతి ఇంటికి" - ఛైర్మన్ సిద్ధార్థ రెడ్డి

● " మహిళల ఆరోగ్యం, సమాజ భవిష్యత్తు" డాక్టర్. ప్రీతి రెడ్డి ● హోలి మేరీ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య అవగాహన సదస్సు






కీసర,మేజర్ న్యూస్, (డిసెంబర్ 16): బోగారం హోలి మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (యూజీసీ అటానమస్), సౌజన్యంలో కళాశాల సెక్రటరీ డా.అరిమండ విజయ శారదా రెడ్డి, చైర్మన్ సిద్ధార్థ రెడ్డి ల ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. కీసర మండల పరిధిలోని అంకిరెడ్డి పల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులంలో ప్రారంభించి విజయవంతంగా నిర్వహించారు. శానిటరీ ప్యాడ్స్ వినియోగం, సర్వైకల్ క్యాన్సర్ నివారణ, మరియు శరీర శుభ్రత వంటి కీలక అంశాలపై గ్రామీణ ప్రాంత మహిళలు, యువతకు అవగాహన కల్పించారు.

కళాశాల ఫౌండర్ సెక్రటరీ డాక్టర్. అరిమండ విజయ శారదా రెడ్డి మాట్లాడుతూ.. "మహిళల ఆరోగ్యం కేవలం వారి వ్యక్తిగత శ్రేయస్సుకు మాత్రమే కాదు, అది కుటుంబ ఆరోగ్యం, సమాజ అభివృద్ధికి కీలకమైనదిగా మారింది. శుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి, మరియు పౌష్టికాహారం ద్వారా మన సమాజం ఆరోగ్యవంతంగా ఉండగలదు. ప్రతి మహిళకు ఈ చైతన్యం చేరవ కావాలి." అని సూచించారు.





**కళాశాల డైరెక్టర్ డాక్టర్.అరిమండ ప్రీతి రెడ్డి వివరిస్తూ....**

"సర్వైకల్ క్యాన్సర్ నివారణకు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవడం, వ్యాక్సిన్ తీసుకోవడం ముఖ్యమైనది. శానిటరీ ప్యాడ్స్ సరిగ్గా వినియోగించడం శరీర శుభ్రతకు తోడ్పడే మార్గం. ప్రతి ఇంటిలో ఆరోగ్య చైతన్యం ఉంటే సమాజం సత్వరమే అభివృద్ధి చెందుతుంది. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది." అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల(ఉప్పల్,కుత్బుల్లాపూర్) పాఠశాల మరియు కళాశాలలో 1200 మంది విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. గోధుమకుంట గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ నుర్వహించి, గ్రామస్థులకు,అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ మహిళలకు ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యత గూర్చి వివరించారు. బీబీనగర్ మండలం జమీలపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. అంతేకాకుండా, విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ సరైన వినియోగ పద్ధతులు, శరీర శుభ్రత,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ లపై తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామీణ మహిళల ఆరోగ్య సమస్యలపై చర్చించి వారికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఫార్మసీ, ఇంజినీరింగ్, మరియు డిప్లొమా ఫాకల్టీ ప్రొఫెసర్ లు,డాక్టర్ లు, సభ్యులు పాల్గొన్నారు. కళాశాల నుండి బి. ఫార్మసీ విద్యార్థినులు చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు.

## నాగారం మున్సిపాలిటీలో
# అయ్యప్ప పూజా వేడుకలు



కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్,16):నాగారం మున్సిపల్ 14వ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు మల్లన్న గుడిలో అయ్యప్ప పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి హాజరై పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులతో గుడి ప్రాంగణం కిక్కిరిసి పోయింది.భక్తులు విశేష భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని విజయవంతం చేశారు.



## కామన్ డైట్‌ను ప్రారంభించిన
## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో కామన్ డైట్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలను 40% కాస్మోటిక్ చార్జీలను 200% పెంచడంతో విద్యార్థులకు మంచి ఆహారం అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆహార నియమాల పట్ల చర్యలు తీసుకోవడంతో విద్యార్థులు ఆరోగ్యంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 8 మంది ఉపాధ్యాయులు ఉండగా కానీ సమయం తొమ్మిది 30 అయినా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పాల్గొన్నారు. మిగతా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో మంచి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. కానీ ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి నుండి అయినా సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, మాజీ ఉపసర్పంచ్ సరోజ కృష్ణ, హెచ్ఎం శ్రీహరి రెడ్డి, ఉపన్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో రేపే శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ

● మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పూజ



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు బుధవారం నాడు అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. పట్టణంలో నీ ఇందిరా నగర్ ప్రాంతం లో గల రోహిత్ రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజను ఏర్పాటు చేశారు. ఉదయం పది గంటల పదిహేను నిమిషాలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు అందరికీ పూజ కార్యక్రమం కు సంబంధించి సమాచారాన్ని ఇచ్చారు. పూజకు కు సంబంధించి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## పాంబండ చైర్మన్‌కు యూత్ కాంగ్రెస్ తరపున సన్మానం



ఆలయ చైర్మన్ మహిపాల్ రెడ్డిని సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): నూతనంగా శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన కోట్ల మహిపాల్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు భాను ప్రకాష్, మొగులయ్య, బాబు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 18న మేడ్చల్ ఐటిఐలో జాబ్ మేళా

● జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 11 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐ కాలేజ్, ప్లాట్ నెం: 12-188, (మేడ్చల్ సెషన్ కోర్టు పక్కన ప్రాంగణంలో) జాబ్ మేళా నిర్వహించను న్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక తెలిపారు.

**జాబ్ మేళా వివరాలు:**

కంపెనీ పేరు - హెచ్1 హెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్.

**ఉద్యోగాలు:**

1. సేల్స్ ఎగ్జిక్యూటివ్: అర్హత: 10వ తరగతి లేదా ఏదైనా డిగ్రీ. జీతం: రూ.16,000 - 17,000 వరకు.
2. కామిస్ ఎ, ఎఎ, ఎఎఎ: అర్హత: హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా, జీతం: రూ.15,000 - 25,000 వరకు.
3. టెక్నీషియన్స్: అర్హత: ఐటిఐ ఎలక్ట్రీషియన్, జీతం: రూ.16,000 - 19,000 వరకు. రిజిస్ట్రేషన్: అర్హత కలిగిన యువతీ యువకులు టీఈటీ.ఇజీ.జెూ.జీ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకొని ఇంటర్వ్యూకు హాజర్ కావాలి. కంపెనీ హెచ్.ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు తీసుకుంటారు. మరిన్ని వివరాల కోసం ఫో.నం. లలో9866465024, 7386809422. సంప్రదించవచ్చు.

# సదరం సర్టిఫికెట్ల పంపిణీ ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు

దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): దోమ మండల మహిళా సమైక్య నందు వికలాంగులకు సదరం క్యాంప్ ద్వారా మండల మునకు 11 సదరం ధ్రువపత్రాలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా పంపిణీ నిమిత్తము వచ్చినందున వాటిని సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే జ్యోతి, ఏపీఎం సురేష్, మండల విద్యాధికారి వెంకట్, అకౌంటెంట్ మంజుల, సీసీలు సుజ్ఞాని, అంజమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## డాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా మంగలి పద్మ భర్త మంగలి క్రిష్ణయ్య నివాసం: ఎన్టీఆర్ కాలని, పరిగి. నాకు పరిగి పట్టణంలోనీ హైదారాబాద్ రోడ్డులో ఇల్లు కలదు. అట్టి ఇల్లు ( రిజిస్ట్రేషన్ నెంబర్ 1127/2005 ) యొక్కఒరిజినల్ డ్యాకుమెంట్ కాగితాలు పరిగి పట్టణంలో 16-12-2 0240న పోయాయి. కావున ఎవరికైనా నా యొక్క ఇల్లు కాగితాలు దొరికితే నాకు ఫోన్ : 8008672709 సంప్రదించి ఇవ్వగలరని మనవి.

ఇట్లు /- మంగలి పద్మ, పరిగి.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

▶▶ పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి ▶▶ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అద్యక్షురాలు గుండెమోని జయమ్మ ▶▶ మండల అద్యక్షుడు వింజమూరి రాంరెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అద్యక్షురాలు గుండెమోని జయమ్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సోమవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అద్యక్షుడు రాంరెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేతల మద్య ఎలాంటి విభేదాలు లేకుండా అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టి పెట్టుకొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇప్పటి నుండే ప్రజలకు వివరించాలని సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటికి నూతనంగా ఎన్నికైనా డైరెక్టర్ కొర్ర పాండు నాయక్‌ను, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు రాఘవ కురుమను సత్కరించారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు ఎద్మ నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ వాజీద్, కాంగ్రెస్ మండల మహిళా అద్యక్షురాలు శిల్ప రెడ్డి, జిల్లా నాయకురాలు కల్పన, కిసాన్ సెల్ మండల అద్యక్షురాలు కావలి బుగ్గరాములు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, గ్రామశాఖ అద్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో యువత పాత్ర ప్రాముఖ్యమైనది

▶▶ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్

▶▶ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి రాజు అభినందించిన కిచ్చెన్న



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): ప్రజా పాలనలో యువత పాత్ర వెలకట్టలేనిదని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సోమవారం గొల్లూరి రాజును కేఎల్ఆర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, సూచించారు. రాజు మాట్లాడుతూ... యువతను కాంగ్రెస్ పార్టీలోకి ఆకర్శితులయ్యే విధంగా కృషి చేస్తాని తెలిపాడు.కార్యక్రమంలోఅమరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కాకి ఈశ్వర్,సీహెచ్.యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, హరినాథ్ గౌడ్,యాదయ్య, శ్రీశైలం, బాల్‌రాజ్,సుభాన్ యాదవ్, శ్రీధర్, నాగేందర్, బాలు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదలకు సొంతిల్లు

**ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కౌన్సిలర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడమల యాదగిరి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డ్ వికర్ సెక్షన్ కాలనీలో మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే ప్రక్రియను సోమవారం స్థానిక కౌన్సిలర్ బుడుమల యాదగిరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా మున్సిపల్ అధికారులు వార్డులోని అర్హులైన ప్రతి ఇంటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో పేద,మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తారని, వారికోసం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

## మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 16): కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన ఓ మహిళను కందుకూరు పోలీసులు కాపాడి నిండు ప్రాణాన్ని రక్షించారు. వివరాలలో వెలితే బేగంపేట్ గ్రామానికి చెందిన ప్రశాంతికి నేదునూరు గ్రామానికి చెందిన బొర్ర రమేష్‌తో వివాహం అయింది. వారి ఒక కుమారుడు కాగా, భర్త రమేష్ అనారోగ్యంతో రెండు సంవత్సరాలు చనిపోయాడు. బావ,తోటి కోడలు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆదివారం రాత్రి 10:50 గంటల సమయంలో ఉరి పెట్టుకుంటుందని బేగంపేట్ గ్రామానికి ప్రశాంతి అక్క కుమారుడు విగ్నేష్‌కు సమాచారం రాగా వెంటనే 100 కాల్ చేసి మా చిన్నమ్మను కాపాడాలని కోరాడు. కందుకూరు పోలీసు కానిస్టేబుల్స్ చిరంజీవి, శ్రీశైలం హుటాహుటిన నేదునూరు గ్రామానికి చేరుకుని ఉరి వేసుకోబోతున్న ప్రశాంతిని కాపాడారు. ఆమెను కందుకూరు పోలీస్టేషన్ తీసుకెళ్ళి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు కౌమార దశలోవచ్చే మార్పులు అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 16): మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెజాన్ వెబ్ సర్వేసెస్ సహకారంతో కన్సర్న్ ఇండియా ఫౌండేషన్ వారు సోమవారం సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 40 రోజులుగా వాలంటరీ జగదీశ్వరీ విద్యార్థులకు కౌమార దశలో వచ్చే మార్పులు, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిరక్షణపై అవగాహన కల్పించారు. మండల ఇంచార్జీ లక్ష్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతో పేదల సొంతింటి కల నెరవేరనుంది

**– యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోసు రవి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు యువజన కాంగ్రెస్ కడ్తాల్ మండలాధ్యక్షులు బోసు రవి అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల కొరకు వేచిచూసి నిరాశకు గురైన నిరుపేదలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు గ్రామకార్యదర్శులు చేస్తున్న సర్వేలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బోసు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారి నుండి కార్యదర్శులు వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, చందు, మూడ సత్యం, పంచాయతి సెక్రటరీ అల్లాజీ, స్థానికులు పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వంగూరు మాసయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న గౌడసంఘం నాయకులు చింతపల్లి వెంకటయ్యగౌడ్ స్థానిక తాజా మాజీ వార్డుసభ్యులు, గౌడసంఘం నాయకులు, గ్రామస్థులతో కలిసి మాసయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గతకొంత కాలంగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చింతపల్లి వెంకటయ్యగౌడ్ అండగా ఉంటూ తోచినవిధంగా ఆర్థిక తోడ్పాటునందిస్తూ ఆదుకుంటున్నారు. మాసయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించినవారిలో మాజీ వార్డుసభ్యులు బూరెల సుమన్‌గౌడ్, బూరెల చంద్రయ్య, లక్ష్మణ్‌నాయక్, ఎం.డి జహంగీర్, నాగిల్ల తానేశ్, చింతపల్లి మల్లేష్., బాలమోని యాదయ్య,.పులి సురేష్., ఎగిరిశెట్టి బక్కయ్య, వంగూరి సోవమ్మ, నాగిళ్ళ బక్కయ్య, చింతపల్లి మైసయ్య, గిన్నె జంగయ్య, యస్. కె అమిన్, ఎం.డి రహీం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యశిబిరం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలో ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరై ఉప్పల వెంకటేష్‌తో కలిసి శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా హైద్రాబాద్ కామినేని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అఖిల్, వైద్య బృందం ఆధ్వర్యంలో వివిధ జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ పేదల ఇబ్బందులు గుర్తించి అన్మాస్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్‌ను, సహకరించిన కామినేని ఆసుపత్రి వైద్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ , మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, నాయకులు జోగు వీరయ్య, కృష్ణయ్య, మహేష్ యాదవ్, కంబాల రమేష్, ప్రేమ్ కుమార్, శ్రీను, కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం ముందస్తు అరెస్టులు

### – మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులు




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) : పెండింగ్ బిల్లులు చెల్లించలేని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ ముందుస్తూ అరెస్టులతో మాజీ సర్పంచ్‌ల గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు కొంతం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగూరి శివశంకర్‌లు మండిపడ్డారు. సోమవారం నుండి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మాజీ సర్పంచ్‌ల ముట్టడి కార్యక్రమాన్ని విచ్చిన్నం చేసే విధంగా మాజీ సర్పంచ్‌లను ఎక్కడిక్కడా ముందస్తూ అరెస్టులు చేశారు. మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్‌ను, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ భర్త నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్ లను పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మండల మాజీ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు కొంతం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగూరి శివశంకర్‌లను మేడిపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వారు వేరు వేరుగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తే ఇప్పుడు అప్పులు తీర్చలేక, చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని అన్నారు. అరెస్టులతో మాజీ సర్పంచ్‌ల గొంతు నొక్కలేరని, ఇప్పటికైన స్పంధించి, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# పాఠశాలలో గణిత మేళా




గణిత మేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్, డిసెంబరు 16 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గణిత మేళా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన గణిత నమూనాలను ఉపాధ్యాయులు తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ మాట్లాడుతూ గణితం పట్ల భయాన్ని పోగోట్టేందుకు, ఆసక్తిని పెంచేందుకు గణిత మేళా దోహదపడుతుందన్నారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప మేధావుల్లో గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ ఒకరన్నారు. రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంపై క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

# అసోసియేషన్‌గా ఏర్పడినప్పుడే సమస్యల పరిష్కారం

### – బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి



అసోసియేషన్ కార్యలయాన్ని ప్రారంభించిన మందడి సురేందర్ రెడ్డి.



అసోసియేషన్ కార్యలయాన్ని ప్రారంభిస్తున్న మందడి సురేందర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) : అసోసియేషన్‌గా ఏర్పడినప్పుడే సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి సాధ్యమైతుందని పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి మహాలక్ష్మి పురం కాలనీలో కాంక్రిట్ మిల్లర్ మిక్సింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యలయాన్ని సోమవారం సురేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంక్రిట్ మిల్లర్ మిక్సింగ్ లేబర్ సభ్యులు ఐక్యతతో తమ సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తూ ఈ సమాజానికి తమవంతు తోడ్పాటును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షులు ఎం.లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు జె.మల్లేష్ యాదవ్, టి.మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సి.సుదర్శన్, కోశాధికారి ఇ.తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు జి.రాములు గౌడ్, ఆర్.దుర్గారావు, సలహాదారులు కె.తిరుమల్ రెడ్డి, ఇ.వేణు, జి.భాస్కర్, బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి స్ఫూర్తిదాయక కార్యక్రమం ప్రజావాణి

### ● అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):ప్రజా సమస్యల పరిష్కారానికి స్ఫూర్తిదాయక కార్యక్రమమే ప్రజావాణి అని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అన్నారు.మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ 69 ఫిర్యాదులను స్వీకరించారు. లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ప్రజల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి మూడో వేదికగా నిలుస్తుందని, వచ్చిన ప్రతి ఫిర్యాదుకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణ పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థిని ఎంపిక




విద్యార్థి శ్రీజను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః జిల్లాస్థాయి 52వ వైజ్ఞానిక ప్రదర్శనలో కుల్కచర్ల బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వడ్ల శ్రీజ హెల్పింగ్ ఫర్ డిసబుల్ అనే ప్రదర్శనతో జిల్లాస్థాయి మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయి మొదటి బహుమతుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. అదేవిధంగా గణితశాస్త్రంలో కూడా అత్యున్నత ప్రతిభా కనబరిచి జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని సాధించడం జరిగింది. దీంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మ్యాజిక్ బస్సు సిబ్బంది విద్యార్థి శ్రీజను ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రీజను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మ్యాజిక్ బస్సు ఇబ్బంది నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### ● ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ రెడ్డి




విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ముజాహిద్ పూర్ ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ రెడ్డి అన్నారు. ఈనెల 14,15వ తేదీలో హైదరాబాదులోని సృజన స్కూల్లో నిర్వహించిన లగోరి క్రీడలో జిల్లా తరఫున పాఠశాల బాలర, బాలికల విద్యార్థులు పాల్గొని మొదటి బహుమతి సాధించి 8 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు కృషిచేసిన పిడి వెంకటేశ్వర్లను అభినందించారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులో నరేందర్, ప్రభాకర్, పాండు, వెంకటేష్, ప్రతిభ, మంజుల, సోనాలి తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావానికి గుర్తింపు

### : బి. రవి ప్రకాష్‌కు పదోన్నతి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 16)ః

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బి. రవి ప్రకాష్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్, కుత్బుల్లాపూర్, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందారు.జిల్లా అధికారులు, సహచర ఉద్యోగులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన కృషి, నిబద్ధత, సేవా భావం ఈ విజయానికి మూలం, అని కొనియాడారు. నూతన బాధ్యతల్లో ప్రజల సంక్షేమం కోసం మరింత స్ఫూర్తితో పని చేయాలని అభిలాషించారు.

# మున్సిపల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు సిద్ధం

### అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ లో అండ ర్ గ్రౌండ్ డ్రైనేజీ ల కోసం ప్రతి పాదానాలు సిద్ధం చేశారు ఈ మేరకు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసం లో సోమవారం నాడు సంబంధిత శాఖ అధికారులతో ఎమ్మెల్యే చర్చించి అన్నీ సిద్ధం చేశారు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం 480కోట్ల రూపాయల అంచనా విలువ లతో ప్రణాళిక లు సిద్ధం చేసి ప్రభుత్వ నికి పంపాలి అని నిర్ణయం తీసుకున్నారు తాండూరు పట్టణం అభివృద్ధి కోసం ఎన్ని నిదులైన తెస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

# క్రిస్మస్ కోసం 'ది నాటీ లిస్ట్ బాష్'తో పండుగ సీజన్

## -సోషల్ యొక్క ప్రత్యేకమైన వింటర్ మెనూ, పానీయాల ఆఫర్



హైదరాబాద్: మేజర్ న్యూస్: ఈ హాలిడే సీజన్, శీతాకాలపు మాయాజాలాన్ని మరపురాని ఆనందకరమైన అనుభవాలతో సజీవంగా తీసుకువస్తోంది. 19 డిసెంబర్ 2024 నుండి జనవరి 1, 2025 వరకు, అతిథులు సోషల్ యొక్క వింటర్ మెనూ యొక్క వెచ్చదనంలో మునిగిపోవడానికి, తిరుగులేని 1+1 డ్రింక్స్ ఆఫర్తో సీజన్ను టోస్ట్ చేయడానికి, సెలవుల స్ఫూర్తితో ఆనందించడానికి ఆహ్వానించబడ్డారు. ది నాటీ లిస్ట్ బాష్'మరేదీ లేని క్రిస్మస్ వేడుక. ప్రత్యేకమైన మెను వింటర్ మెనూ అనేది హృదయపూర్వక రుచులు మరియు ఓదార్పునిచ్చే వంటల వేడుక, ఇది మీ ఆత్మను వేడెక్కేలా చేస్తుంది మరియు సీజన్ను నిజంగా ప్రత్యేకంగా చేస్తుంది. బోల్డ్, శీతాకాలం-పరిపూర్ణమైన పదార్థాల నుండి ప్రేరణ పొందడం, మెను వెల్వెట్ పాప్ కార్న్ సూప్, స్కాలియన్లు, వేయించిన ఉల్లిపాయలు మరియు పాప్కార్న్తో కూడిన రిచ్ పులుసు నుండి తిరుగులేని క్రిస్పీ -క్రిస్పీ లోటస్ స్టెమ్స్ వరకు అద్భుతమైన రుచులను అందిస్తుంది సామాజిక సంతకం సెక్సీ సాస్లో. డర్టీ ఫ్రెడ్ చికెన్, క్రిస్పీ వెర్మిసెల్లిలో పూసిన ఫ్రైడ్ చికెన్ స్ట్రిప్స్తో పాటు షెజ్వాన్-టమోటో చట్నీ మరియు చిల్లీ సోర్ క్రీం, దాని వెజిటేరియన్ కౌంటర్పార్ట్ అయిన డర్టీ ఫ్రెడ్ పనీర్, అదే బోల్డ్ ఫ్లేవర్లను అందించడం వంటి హైలైట్లతో ఆనందం కొనసాగుతుంది. హాయిగా ఉండే గిన్నెల కోసం, మోమో రామెన్ స్పైసీ కిమ్చి-ఇన్ఫ్యూజ్డ్ పులుసులో ఉడికించిన చికెన్ లేదా మొక్కల ఆధారిత మోమోలను అందిస్తుంది, అయితే సోల్ ఫుల్ నిహారీ రామెన్ శీతాకాలపు సౌకర్యం యొక్క సారాంశాన్ని రేకెత్తిస్తూ సువాసనగల నిహారీ ఉడకబెట్టిన లేత మటన్ను కలిగి ఉంటుంది. డెజర్ట్ కోసం, సిజ్లింగ్ క్రిస్మస్ కేక్, వెచ్చని బూజీ కస్టర్డ్, మార్ష్మల్లోలు, ఐస్క్రీమ్తో అందించబడుతుంది, ఈ పండుగ విందుకి ఖచ్చితమైన తీపి ముగింపును అందిస్తుంది.

# సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

నాచారం, మేజర్న్యూస్ : నాచారం డివిజన్లో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎల్.బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు అంబేద్కర్నగర్, కార్తికేయనగర్ మధ్య ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కొసం గతంలో మంజూరు అయి రద్దు అయిన నిధులను తిరిగి మంజూరు చేయాలని కొరడం జరిగిందని తెలిపారు. వెంటనే స్పందించిన జోనల్ కమీషనర్ నిధులను మంజూరు చేయడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. రాంరెడ్డినగర్లో వరద నీటి సమస్య పరిష్కారానికి ఇఎస్ఐ ఆసుపత్రిలో నుండి ఉన్న నాలా స్దానంలో పైపులైన్ ఏర్పాటు చేయాలని కొరడం జరిగిందని తెలిపారు. రాఘువేంద్రనగర్, ఇందిరానగర్, అన్నపూర్ణ కాలనీ, శాంతి గార్డెన్ ప్రజలకు పార్కు మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి, తన ముఖ్యమంత్రి పదవిని,మాదిగ, మాలకు కట్టబెట్టి, ఎస్సి వర్గీకరణ పైన మాట్లాడాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : సామజిక న్యాయం, కేవలం దేశం లోని అగ్రకుల ప్రజలతో సమానంగా, విద్య, ఉద్యోగం రాజకీయం, భూమి, పరిశ్రమలు సమానంగా పంపిణీ జరగాలని, మాల మహానాడు. జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ లోని డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడు తూ, ఎస్సి, ఎస్టీ వర్గాలను విడదీసి, రాజకీయ పార్టీలు, మేధావులుగా చలామణి అవుతున్న ఎస్సి, ఎస్టీ లకు సంభంధం లేని వ్యక్తులు కూడా ఎస్సి, ఎస్టీ వర్గీకరణ పై మాట్లాడడం సిగ్గు చేటన్నారు. కేవలం తమరాజకీయ ప్రయోజనాల కోసం వర్గీకరణ జపం చేస్తూ, ఎస్సి, ఎస్టీలు ఎప్పటికి అధికారం పొందకుండా కుట్రలు పాలకులు చేస్తున్నా, మాదిగల మాదిరిగా ఏకం కాకుండా,మాల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు అతీతంగా తమ గొంతులు విప్పకుండ, సిగ్గులేని మొగ్గలయ్యారని, పబ్బతి అక్రోషం వ్యక్తం చేసారు. వేలకోట్లు సంపాధించిన, మాల, మాదిగ, రాజకీయ నాయకులుతమ పబ్బం కోసం, వారి కుటుంబాలకు టికెట్ లకోసం ఆరాటపడుతూ మొత్తం దళిత జాతికి ద్రోహం చేస్తున్నారని, అతి తక్కువ కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ కు మాల, మాదిగలు అలుసయ్యారని.కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచిన మాలల ఉసురును,రేవంత్ తప్పించుకోలేరని జోష్యం చెప్పారు. మీకు ద్రోహం చేసిన మాదిగలకు, మీవెంటే ఉన్న మాల, ఉప కులాలకు, ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.

# ఆకట్టుకుంటున్న ఎల్లా వెంకటేశ్వర రావు మృదంగం వాయిద్య కళ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సాధారణం గా మృదంగం గానానికి ప్రక్క వాయిద్యం గా ఉంటుంది. కానీ ఎల్లా వేంకటేశ్వర రావు మృదంగం వాయిద్య కళను ప్రత్యేకం గా ప్రదర్శిస్తూ అంతర్జీతీయ స్థాయిలో నిలిపారనీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ నిర్వహణ లోప్రఖ్యాత మృదంగం కళా కారుడు ఎల్లా వేంకటేశ్వర రావు 74 ఏళ్ల కళా జీవితం సందర్భం గా ప్లాటినమ్ జూబ్లి వేడుక శిష్య బృందం ఘనం గా నిర్వహించారు. తొలుత వేంకటేశ్వర రావు మృదంగ వాయిద్య గోష్ఠి నవ రస భరితం గా జరిగింది అయన జీవిత విశేషాలు లఘు చిత్రాన్ని ప్రదర్శించారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూపల్లి కృష్ణారావు ప్రఖ్యాత కర్ణాటక విద్యాంసులు డాక్టర్ అన్నవరపు రామ స్వామి తో కలసి వెంకటేశ్వర రావు ను స్వర్ణ కంకణ ధారణ తో సత్కరించి మాట్లాడారు సంగీతం సాహిత్యం మానవ జీవన విధానం లో ప్రదానం అన్నారు ఏళ్ల వెంకటేశ్వర రావు జీవనం అంతా మృదంగం కళ కే అంకితం చేసి ఎందరికో శిక్షణ నిచ్చి కళా కారులను దేశానికి అందించేరు అని అభినందించారు వేదిక పై ప్రొఫెసర్ జి వి ఆర్ శాస్త్రి డాక్టర్ విభీషణ శర్మ సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొని వేంకటేశ్వర రావు ప్రతిభను అభినందించారు.

## ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలను నిర్మించాలి

### -ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్కుమార్



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 16) ః చేవెళ్లలో ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యాదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్కుమార్ డిమాండ్ చేశారు. చేవెళ్లలో బాలికల కళాశాల వసతి గృహం నిర్మించాలంటూ సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...2018లో చేవెళ్ల ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహం మంజూరైందని అప్పటి నుంచి అద్దె భవనంలో కొనసాగుతుందన్నారు. నూతన ఎంపీడీవో కార్యాలయం, నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన చేస్తారు కానీ ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలకు సంబంధించి పక్కా భవనాలు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే చిత్తశుద్ధి, పేద విద్యార్థులపై ప్రేమ ఉంటే వెంటనే భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చేవెళ్ల నుంచి రెండు వసతి గృహాలను వేరే ప్రాంతాలకు తరలించాలని చూస్తున్నారన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి నూతన వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు సమీర్, చందు, నాయకులు చరణ్గౌడ్, అనిల్కుమార్, నవీన్, ఆసీఫ్, సందీప్, శివ తదితరులు ఉన్నారు.

# పప్పు రవి గౌడ్ మృతి బాధాకరం

★ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) : మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పప్పు రవి గౌడ్ మృతి బాధాకరమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్తో కలిసి సోమవారం రవి గౌడ్ మృతదేహానికి విష్ణువర్ధన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. రవి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అంత్యక్రియలకు ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు చంద్రయ్య, మార సురేష్, శివ, శ్రీనివాస్, కోటి రాథోడ్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వార్డు అభివృద్దే లక్ష్యం : కౌన్సిలర్ పల్లపు శంకర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):శ్రీరామ కాలనీ 19వ వార్డు అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు జల్ పల్లి మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ 19వ వార్డులో రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న 300 మీటర్ల సిసి రోడ్డు పనులను సోమవారం కౌన్సిలర్ పల్లపు శంకర్, స్థానిక నాయకులు దూడల సుధాకర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ 19వ వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తూ, సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. సీసీ రోడ్డు పనులు పూర్తయితే ఇక్కడున్న స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృఎద్ధే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన,

## కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

డివిజన్ పరిధిలోని పీవీఎన్ నగర్ కాలనీలో రూ 15 లక్షల ఖర్చు తో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..డివిజన్ పరిధి లోని వివిధ కాలనీలు, మురికి వాడలలో పూర్తి గా దెబ్బ తిన్న రోడ్లను గుర్తించి, నూతనంగా రోడ్లు వేయిస్తున్నానని తెలిపారు. ఆయా రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగిన చర్యలు తీసుకుంటూ, సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని వస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు బాబు,సంపత్ రావు, కిషోర్, హరీష్, ఉదయ్, బాల,పెంటయ్య, నాగేష్,ఉమేష్, శ్రీనివాస్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వే చెయ్యించండి : సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

కొంపల్లి మేజర్ న్యూస్ : గాజులరామారం రెవిన్యూ పరిది భూదేవిహిల్స్ లో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు ఓవర్లాపింగ్ సమస్య ఉందని దానిని అసారా చేసుకొని భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిని కూడా తన భూమే అని చెప్పి ప్లాట్లుగా చేసి సుమరు 15 నుండి 20లక్షలకు అమ్ముతు ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. వెంటనే సర్వే నిర్వహించి ఎంత ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి ఉందో తేల్చాలని సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో కోర్టు సర్వే చెయ్యాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి నేటికీ కూడా సర్వే చెయ్యకపోవడం అధికారుల పనితీరు ఎలా ఉందో తెలియచేస్తుందన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కారణం అలసత్వమా లేక భూకబ్జాదారులతో ఏమైనా లాలూచి పడ్డారా అని ఆలోచించాల్సి వస్తుందని వెంటనే సర్వే చెయ్యకపోతే అదే కోర్టుకు అధికారులను పిలిపించాల్సి వస్తుందని



అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెంటనే డీఐ ని పిలిపించి సర్వే కోసం ఏర్పాట్లు చేసుకొని హద్దులు తేల్చాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ పాల్గొనడం జరిగింది.

# స్నేహితులే యములైన వేళా....






ఆల్వాల్, మేజర్ న్యూస్ : చెడు వ్యాసనాలు గంజాయ్ లాంటి మత్తుపాదార్తలకు బానిసలుగా మారిన స్నేహితులే తనపాలిట యములౌతారని ఊహించలేదు మృాఎతుడు సంధిల్. ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ ఇంద్రనగర్ కు చెందిన సంధిల్ తన తోటి స్నేహితుల చేతిలో దారుణం గా హత్యకు గురైన సంఘటన ఆల్వాల్ పోలీస్ స్టేషనరీ పరిధీలో చోటు చేసుకుంది. ఆల్వాల్ పి. ఎస్. ఎస్. హెచ్. ఓ. రాహుల్ దేవ్ తెలిపిన వివరాల ప్రకారం మృాఎతుడు ఇంద్రానగర్ కు చెందిన సంధిల్ కు హత్యకు పాల్పడిన వ్యక్తులకు తరచూ అప్పుడప్పుడు గొడవలు జరుగుతుండేవని ప్రాథమిక విచారణ లో తెలిందని ,ఆ పాత గొడవలను దృాఎష్టిలో యుంచుకొని సంధిల్ ఇంట్లోకి దూరిన వ్యక్తులు దారుణంగా కత్తులతో దాడి చెయ్యడం జరిగిందని ,తీవ్రగాయాలైన సంధిల్ ను గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చనిపోవడం జరిగిందని తెలిపారు.. మృాఎతుడి తల్లి పిర్యాదుమేరకు కేసు నమోదు చేసి తదుపరి విచారణ ను కొనసాగించడం జరుగుతుందని వివరించారు.

# మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 16): కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన ఓ మహిళను కందుకూరు పోలీసులు కాపాడి నిండు ప్రాణాన్ని రక్షించారు. వివరాలలో వెలితే బేగంపేట్ గ్రామానికి చెందిన ప్రశాంతికి నేదునూరు గ్రామానికి చెందిన బొర్ర రమేష్‌తో వివాహం అయింది. వారి ఒక కుమారుడు కాగా, భర్త రమేష్ అనారోగ్యంతో రెండు సంవత్సరాలు చనిపోయాడు. బావ,తోటి కోడలు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆదివారం రాత్రి 10:50 గంటల సమయంలో ఉరి పెట్టుకుంటుందని బేగంపేట్ గ్రామానికి ప్రశాంతి అక్క కుమారుడు విగ్నేష్‌కు సమాచారం రాగా వెంటనే 100 కాల్ చేసి మా చిన్నమ్మను కాపాడాలని కోరాడు. కందుకూరు పోలీసు కానిస్టేబుల్స్ చిరంజీవి, శ్రీశైలం హుటాహుటిన నేదునూరు గ్రామానికి చేరుకుని ఉరి వేసుకోబోతున్న ప్రశాంతిని కాపాడారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

**అనిల్ థామస్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించిన జె.పి.ఆర్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం హోసన్నా చర్చిలో నిర్వహిస్తున్నటువంటి సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఏఐసిసి మైనారిటీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ అనిల్ థామస్ తో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో టి .పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏఐసిసి మైనార్టీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ అనిల్ థామస్ ను జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తన నివాసానికి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.

# ఆల్వాల్ ఇంద్రనగర్ లో వ్యక్తి దారుణం హత్య

**నిందితులను జైలుకు పంపిన ఆల్వాల్ పోలీసులు.**

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో ఇంద్రానగర్ లో ఓ వ్యక్తి దారుణం హత్యకు గురైన సంఘటన ఆల్వాల్ పి. ఎస్. పరిధిలో చోటుచేసుకుంది. ఆల్వాల్ ఎస్. ఐ., సురేష్ కేసుకు సంబందించిన పూర్తి వివరాలను వెల్లడించారు. తేదీ 16,దిశంబర్ 2024,న ఆల్వాల్ పాలస్ స్టేషన్ కు అందిన ఆర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరిపినట్లు ఆయన తెలిపారు. దర్యాప్తులో తేలిన వివరాలను ఆయన ప్రకటన ద్వారా మీడియాకు విడుదల చేశారు. పిర్యాదు ప్రకారం ఈ నెల 15,2024 రాత్ర సమయం అందాజా 22.00 గంటలకు కానాజిగూడ, ఇంద్రానగర్ కు చెందిన సంధిల్ వయస్సు 32 సంవత్సరాలు, వృాఎత్తి ఫైబర్ వర్క్, ఇతని బావ రాజ్ కుమార్ ఇంట్లో ఉండగా ఇద్దరు వ్యక్తులు నరసింహ్మా, రాహిల్ పాత కక్షలను దృాఎష్టిలో యుంచుకొని తాగిన మత్తులో సంధిల్ మృాఎతుడు, అతని బావ రాజ్ కుమార్ లను వారి ఇంట్లోకి జోరబడి కత్తులతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సంధిల్ ను వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించాగా చికిత్స పొందుతూ 16,దిశంబర్ 2024,న ఉదయం మరణించాడని తెలిపారు. మృాఎతుడి బావ కు కూడా గాయాలయ్యాయని, హత్యకు పాల్పడిన నరసింహ్మా, రాహిలను అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు వివరించారు.

# రాయల్ బ్రిటిష్ స్టైల్ థీమ్తో కె పార్టీ ఫ్యాషన్ షో

**లయన్ కిరణ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ థీమ్తో కె పార్టీ.. ఫ్యాషన్, గ్లామర్ మరియు ఎలిగెన్స్తో మెరిసిన ప్రత్యేక వేడుక**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ :

హైదరాబాదులో ప్రతి సంవత్సరం కొత్త కొత్త థీమ్ లతో జరుగుతున్న కె స్టైల్ పార్టీ ఈ సంవత్సరం కూడా అత్యంత ఆసక్తి చూచిన,కె పార్టీ ప్రియులకు తన కొత్త ఆలోచన తో లయన్ డాక్టర్ కిరణ్, సుచిరిండియా గ్రూప్ సీఈఓ మరియు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లకు బల్గేరియా గౌరవ కన్సల్, తన ప్రతిష్టాత్మక కె పార్టీని రాయల్ బ్రిటిష్ స్టైల్లో ఘనంగా ఆదివారం రాత్ర నగరంలో నిర్వహించారు. ఈ అద్భుత వేడుక, ఫ్యాషన్ షో తో పాటు సొగసుతో కూడిన వినోదానికి అందించారు. ఈ కార్యక్రమంలో సినిమా ప్రముఖులు, వ్యాపారవేత్తలు, మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.అతని అనుపమమైన శైలి మరియు ఆకర్షణీయమైన వ్యక్తిత్వానికి ప్రసిద్ధుడైన డాక్టర్ కిరణ్, తన కీర్తి మరియు దృాఎక్పథం ఎందుకు ప్రశంసనీయం అనే విషయాన్ని మరోసారి నిరూపించారు. చాలా వినూత్నమగా ఆలోచించి సరికొత్త థీమ్ మరియు సర్ప్రైజ్లు ఈ ఈవెంట్ను మరిచిపోలేని ఓ గొప్ప అనుభవంగా మార్చాయి.కె పార్టీ, మరోసారి హైదరాబాద్ లో హార్ట్ టాపిక్ గా నిలిచింది, వచ్చే సంవత్సరం కె పార్టీ మరో ఎడిషన్ కోసం ఆసక్తి ఇప్పటికే మొదలైంది. తన సృాఎజనాత్మకత మరియు వినూత్నతకు ప్రసిద్ధుడైన లయన్ కిరణ్, మరొక విశిష్టమైన మరియు ఉత్సాహభరితమైన థీమ్తో తన ఆహ్వానితులను ఆకట్టుకోవడంలో ఎవుడు కొత్త గా ఉంటుంది.వచ్చే సంవత్సరంలో లయన్ కిరణ్ తన విశిష్టమైన పార్టీ ప్రియుల కోసం మరో వినూత్న ఆలోచనలు తీసుకువస్తారో తెలుసుకోవడానికి మరింత ఆసక్తిగా ఉండండి!

# మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా...

**అయ్యప్ప ఆలయానికి అన్న ప్రసాద వితరణకు 1800 కేజీల బియ్యం**





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పరిధిలో పిజెఆర్ ఎన్క్లేవ్ లోని పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వారా అన్న ప్రసాద వితరణకు 1800 కేజీల బియ్యం మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మిరియాల ప్రీతం అందించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ ప్రసాద్ గురు స్వామి సేవలను కొనియాడారు.ఆలయ నిర్మాణంలో, స్వామి భక్తులకు దేవాలయంలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు.

# మాజీ సర్పంచ్ రాజిరెడ్డిని హౌస్అరెస్టు చేసిన పోలీస్‌లు




దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16)ః వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో సోమవారం ఉదయం మాజీ సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల కోసం చలో అసెంబ్లీ వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని వివరాలు సేకరిస్తున్న దృశ్యాలు దోమలో సర్పంచుల సంఘం నాయకులు రాజిరెడ్డి గృహ అరెస్టు చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఉన్నీ కృష్ణన్
- మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ప్రేమలత నేతృత్వంలో ధర్నా నిర్వహించబడింది. యూనియన్ రాష్ట్ర కోశాధికారి కె. ఉన్నీకృష్ణన్ మాట్లాడుతూ...

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నెలల తరబడి వేతనాలు, మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని, కార్మికులు అప్పులు చేసి వంటలు నిర్వహిస్తున్నా, బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతింటున్నారని తెలిపారు. కార్మికుల డిమాండ్లు: 1. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. 2. పెరిగిన మెనూ చార్జీలను అమలు చేయాలి. 3. వేతనాలు పెంచి, కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లో వేయాలి. 4. అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలి.

5. కోడిగుడ్లు, రాగి జావకు అదనపు బడ్జెట్ కేటాయించాలి. 6. గ్యాస్ సిలిండర్లను రాయితీ ధరలకు అందించాలి. 7. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.




కార్మికుల ప్రస్తావన: ప్రభుత్వం తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10,000 సాయం ప్రకటించినట్లుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, బి. సువిద, సుజాత, చంద్రకళ, శంకరిబాయి, మంగా, మంజుల, వసంత వంటి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# షాబాద్ మండల కేంద్రంలో భారీ చోరీ



షాబాద్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 16 ) : షాబాద్ మండల కేంద్రంలో డిసెంబర్ 15 మద్యరాత్రి 12:00 గంటల నుండి ఉదయం 4:00 గంటల మధ్య గుర్తు తెలియని దొంగలు రెండు ఇళ్లలో చొరబడి భారీ చోరీ నిర్వహించారు. మహమ్మద్ అబ్దుల్ అలీం మరియు కొండ ప్రదీప్ లక్ష్యంగా చేస్తూ తాళాలు పగులగొట్టి, మొత్తం 8 తులాల బంగారం, 4 కిలోల వెండి, మరియు ?7 లక్షల నగదును అపహరించారు. బాధితులు వెంటనే ఈ ఘటనను పోలీసులకు తెలపగా, షాబాద్ పోలీసులు రెండు కేసులను నమోదు చేసి విచారణ ప్రారంభించారు.షాబాద్ సి ఐ కంతరెడ్డి క్లూస్ టీమ్ మరియు ఫింగర్‌ప్రింట్ నిపుణులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఆధారాలు సేకరించారు. దొంగతనానికి సంబంధించిన క్లూస్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలకు పోలీసులు అప్రమత్తం చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయమని లేదా షాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారాన్ని చేరవేయాలని కోరారు. పోలీసులు నేరస్తులను పట్టుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. అలాగే గ్రామంలో భద్రతా పద్ధతులు మెరుగుపరచాలని స్థానికులను అభ్యర్థించారు. దొంగతనాలపై నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు అపరిచిత వ్యక్తుల చుట్టూ ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# " సూర్య కథనానికి స్పందన "

## చెన్నంపల్లి ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ నుండి బాధ్యతల తొలగింపు

- తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదించాం
- వివరణ ఇచ్చిన ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16): చెన్నంపల్లి జి.పిలో ఉపాధిహామి నిధులు గోల్‌మాల్ అన్న శీర్షికన ఈనెల 13న సూర్య దినపత్రికలో వెలువడిన కథనానికి ఆమనగల్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి తక్షణం స్పందించారు. ఈ మేరకు గ్రామంలో పనులకు రానివారి పేర్లు మస్టర్‌లో పందుపర్చి నిధులు స్వాహా చేశారన్న ఆరోపణలపై ఫీల్డ్ అసిస్టెంట్‌కు మెమో జారీచేయడం జరిగిందని, అటిట్టి మెమోకు సదరు ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన సంజాయిషి సంతృప్తికరంగా లేకపోవడంతో చెన్నంపల్లి గ్రామపంచాయతిలో మహత్మాగాంధీ జాతీ య ఉపాధిహామి పథకం నిధుల గోల్‌మాల్‌పై మసగ్ర విచారణ చేపట్టేలా చర్యలకు జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌కు నివేదించినట్లు సోమవారం ఎంపిడిఓ కుసుమమాధూరి తెలిపారు. అదేవిధంగా నిధుల గోల్‌మాల్ ఆరోపణలు ఎదుర్కొంటూ తాము ఇచ్చిన మెమోకు సరైన వివరణ ఇవ్వని చెన్నంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌ను బాధ్యతలనుండి తప్పించి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీనియర్ మేట్ లేనందున గ్రామ కార్యదర్శి ఇందిరకు ఉపాధిహామి పథకం బాధ్యతలు అప్పగించినట్లు ఎంపిడిఓ తెలిపారు. కాగా మహత్మాగాంధీ జాతీయఉపాధిహామి పథకంలో చెన్నంపల్లి, సింగంపల్లి గ్రామాలకు కూడ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఫీల్డ్ అసిస్టెంటే గతకొన్నేండ్లుగా పనిచేసినట్లు,పనులకు రానివారి పేర్లను మస్టర్లలో పొందుపర్చి లక్షల రూపాయల ప్రభుత్వ నిధులను కాజేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైనవారి నుండి స్వాహాచేసిన ఉపాధిహామి నిధులను రికవరి చేయడంతో పాటు గోల్‌మాల్‌కు పాల్పడ్డవారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని చెన్నంపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో గళమెత్తిన హరీష్‌రావుకు కృతజ్ఞతలు

– సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): తెలంగా ణలోని గ్నామపంచాయతిలలో సర్పంచ్‌లుగా చేసిన వివిధ అభివృద్ధి పనులకు రావాల్సిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరుతూ సోమవారం అసెంబ్లీ సాక్షిగా గళమెత్తిన మాజీ ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ గవర్నర్ మొదలు రాష్ట్ర ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా వివిధ పార్టీల నేతలను కలిసి విన్నపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్మినర్సింహ్మారెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లుగా పనిచేసి ఫిబ్రవరితో పదవీకాలం పూర్తిచేసుకున్న వందలాది సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు రావాల్సిన బకాయి బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరారు. కరోనా క్లిష్ట సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయక ఎంతో కష్టపడి, గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేసి దేశవ్యాప్తంగా తెలంగాణ పల్లెలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలిపాలనుకున్న సర్పంచ్‌లను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడం, జైళ్ళకు తరలించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సర్పంచుల ఇబ్బందులపై ప్రభుత్వాన్ని అసెంబ్లీ సాక్షిగా నిలదీసి సర్పంచులకు అండగా నిలబడిన ప్రతిపక్షానికి, నాయకులకు లక్ష్మినర్సింహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం సర్పంచ్‌లకు రావాల్సిన బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం ఖాయమని తెలిపారు.

# తాండూరులో గ్రూప్– 2 పరీక్ష

## సెంటర్స్‌ను విజిట్ చేసిన కలెక్టర్

- అభ్యర్థులతో మాట్లాడిన కలెక్టర్



గ్రూప్ 2సెంటర్స్‌ను సందర్శించిన కలెక్టర్

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః

తాండూరు పట్టణంలో జరుగుతున్న గ్రూప్ 2పరీక్షల నిర్వహణలో భాగంగా రెండవ రోజైన సోమవారం నాడు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు రెండు రోజుల పాటు గ్రూప్ 2పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే రెండవ రోజు కలెక్టర్ పట్టణంలోని బాస్యం జూనియర్ కళాశాల, సెంటమర్స్, జూబిలీ పాఠశాలలో వేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించారు పలు కేంద్రాలలో అభ్యర్థులతో మాట్లాడారు పరీక్ష కేంద్రాలలో నీ మౌలిక సదుపాయాలు, వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు పోలీస్ సిబ్బంది తో కూడా మాట్లాడారు మొదటి రోజు వికారాబాద్ లోని సాయి డెంటల్ కళాశాల లోఏర్పాటు చేసిన సెంటర్ లో ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్ తో పట్టు బడడం తో నిన్న గట్టి తనిఖీ చర్యలు చేపట్టారు.

# పటిష్ట బందోబస్తు మధ్య గ్రూప్ 2 పరీక్ష

- పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః పటిష్ట బందోబస్తు మధ్య గ్రూప్ 2 ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు గ్రూప్ 2 రెండవ రోజు సోమవారం మండల పరిధిలోని ఎనికేపల్లి మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి వసతులను అడిగి తెలుసుకున్నారు ప్రతి విద్యార్థి జీవితంలో కాంపిటేషన్ ఎగ్జామ్స్ తోనే మార్పు మొదలవుతుందని అన్నారు మీ జీవితాలకు మీరే బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మధుసూదన్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా

# మున్సిపల్ కృషి: చంద్రా రెడ్డి

- నాగారం మున్సిపాలిటీలో

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్,16):ప్రజా అవసరాలకు అనుగుణంగా మున్సిపల్ కృషి చేస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అన్నారు. సోమ వారం రోజు నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.19 & 20 లోని ఓల్డ్ విలేజ్ ప్రాంతంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15.00 లక్షలతో చేపట్టను న్న సిసి రోడ్డు నిర్మాణానికి చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నమరాజు సుమిత్ర సురేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.